క్లుప్తంగా

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



ధరూరు: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్ఐ శ్రీహరి హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు.

ఉచిత వైద్య శిబిరం



ఇటిక్యాల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 228 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ఎంసీహెచ్ డాక్టర్ ప్రసూనరాణి సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.

సమాజ సేవకుడికి సత్కారం



అలంపూర్: పట్టణంలోని టూరిజం హోటల్‌లో సమాజ సేవకుడు బోరవెల్లి మహేష్‌ను న్యాయవాదులు బంగారు నాగేశ్వర్‌రెడ్డి, సూర్యప్రకాష్ శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. మహేష్ కుల మతాలకు అతీతంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. జీవితంలో అనేక అడ్డంకులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు చేసిన సంకల్పాన్ని వీడకుండా ఉద్యమిస్తున్నట్లు కొనియాడారు. ఆర్‌ఎస్పీ పేరుతో నిరంతరం ప్రజా సేవలో సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం



రాజోళి: మండలంలోని పచ్చర్లలో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తుంది. శనివారం పిచ్చికుక్క దాడిలో ముగ్గురు గాయపడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కామేష్, మదేష్, రాజేశ్వరిపై దాడి చేయడంతో స్థానికులు పిచ్చికుక్కను కొట్టి చంపారు. గాయపడిన వారిని రాజోళి పీహెచ్‌సీకి తరలించారు.

పాక కూలి కోడెదూడ మృత్యువాత

ధరూరు: పశువుల పాక కూలి కోడెదూడ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని సోంపురంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వాస బుడ్డన్నకు చెందిన పశువులను పాకలో కట్టేసి ఉంచాడు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాక కూలి కోడెదూడపై పడటంతో దూడ మృతి చెందింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మానవపాడు: జాతీయ రహదారి- 44పై జల్లాపురం స్టేజీ సమీపంలో బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి గాయపడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాలు.. మారుమునగాలకు చెందిన రామకృష్ణ బైక్‌పై వెళ్తుండగా జల్లాపురం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో రామకృష్ణకు కుడి కాలికి గాయమైంది. 108 సిబ్బంది ఈఎంటీ శేఖర్, పైలెట్ నరేష్ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సేవాభావం అలవర్చుకోవాలి

శాంతినగర్: విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవాభావం అలవర్చుకోవాలని శాంతినగర్ సేవాసమితి సభ్యులు షేక్ అస్లాం షరీఫ్ అన్నారు. అస్లాం షరీఫ్ తండ్రి షేక్ ఖాదర్ షరీఫ్ 30వ వర్ధంతి సందర్భంగా శనివారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం బ్లాక్‌బెల్ట్ సాధించిన విద్యార్థి సద్దాంను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దాసువరం నాగరాజు, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

‘స్థానిక’ రిజర్వేషన్లు ఖరారు

సాక్షి నెట్‌వర్క్: స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వార్డుల నుంచి సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు దాదపుగా ఖరారైనట్లు అధికారుల నివేదికలు సిద్ధం చేశారు. ఈ మేరకు అధికారులు రిజర్వేషన్ల ఖారారు చేశారు. శనివారం ఈ మేరకు జిల్లా అధికారులు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

గట్టు మండల సర్పంచ్

అంతంపల్లి - బీసీ(మహిళ),చిన్నోనిపల్లె - జనరల్ ,గొర్లఖాన్‌దొడ్డి -బీసీ(మహిళ) ,ఆరగిద్ద -జనరల్ ,రాయాపురం- బీసీ (మహిళ) ,ఆలూరు -జనరల్ ,తుమ్మలచెరువు- బీసీ(మహిళ) ,పెంచికలపాడు- బీసీ(మహిళ) ,గంగిమాన్‌దొడ్డి- జనరల్ ,గట్టు- ఎస్సీ ,ఇందువాసి- బీసీ (మహిళ) ,చాగదోన -జనరల్ ,బస్వాపురం- జనరల్ ,చమన్‌ఖాన్‌దొడ్డి- జనరల్ ,తుమ్మలపల్లె -జనరల్ (మహిళ) ,యల్లందొడ్డి- జనరల్ (మహిళ) ,బోయలగూడెం -జనరల్, సల్కాపురం- జనరల్ ,మిట్టదొడ్డి -జనరల్ (మహిళ) ,ముచ్చోనిపల్లె- జనరల్ (మహిళ) ,వాయిల్‌కుంటతండా- జనరల్ ,మల్లంపల్లి- ఎస్టీ ,తప్పెట్లమొర్సు- ఎస్సీ(మహిళ),లింగాపురం- ఎస్సీ(మహిళ) ,బల్గెర- ఎస్సీ(మహిళ),మాచర్ల - ఎస్సీ

గట్టు ఎంపీటీసీ

గట్టు-(1) - జనరల్ ,గట్టు-(2) - ఎస్సీ ,- ఆలూరు - బీసీ ,మాచర్ల -ఎస్సీ ,గొర్లఖాన్‌దొడ్డి - బీసీ ,పెంచికలపాడు - బీసీ ,ఆరగిద్ద - జనరల్ రాయాపురం- జనరల్ ,చాగదోన-1- బీసీ ,చాగదోన-2 - జనరల్ , ఇందువాసి- బీసీ ,మిట్టదొడ్డి- జనరల్ ,బోయలగూడెం- బీసీ , తుమ్మలచెరువు- జనరల్ ,తప్పెట్లమొర్సు- ఎస్సీ ,బల్గెర- బీసీ

ధరూరు మండల సర్పంచ్‌ల రిజర్వేషన్లు

అల్వలపాడు- ఎస్సీ, భీంపురం- బీసీ ,బూరెడ్డిపెల్లి- బీసీ ,చిన్నపాడు- జనరల్ ,చింతరేవుల- జనరల్ ,ధరూరు - బీసీ,దోర్నాల - జనరల్(మహిళ) ,ద్యాగదొడ్డి - బీసీ(మహిళ) ,ఎములోనిపల్లి - జనరల్(మహిళ) ,గార్లపాడు - బీసీ ,గుడ్డెందొడ్డి - బీసీ(మహిళ) ,జాంపల్లి - జనరల్(మహిళ),ఖమ్మంపాడు - ఎస్సీ ,కొత్తపాలెం - బీసీ కోతులగిద్ద - బీసీ(మహిళ) ,మాల్‌దొడ్డి - జనరల్ ,మన్నాపురం - బీసీ(మహిళ) ,మార్లబీడు - ఎస్సీ,నాగర్‌దొడ్డి - జనరల్ ,నీలహళ్లి - జనరల్ ,నెట్టెంపాడు - బీసీ ,ఓబులోనిపల్లి - జనరల్(మహిళ) ,పారుచర్ల - బీసీ(మహిళ) ,పెద్దపాడు - ఎస్సీ(మహిళ) ,రేవులపల్లి - ఎస్సీ(మహిళ) ,ర్యాలంపాడు - జనరల్ ,ఉప్పేరు - బీసీ(మహిళ) ,వామనపల్లి - జనరల్(మహిళ)

ధరూరు మండల ఎంపీటీసీ రిజర్వేషన్లు...

పారుచర్ల - ఎస్సీ,ధరూరు - 2- జనరల్(మహిళ) ,భీంపురం - జనరల్ ,నెట్టెంపాడు- బీసీ,ర్యాలంపాడు - బీసీ(మహిళ) ,-చింతరేవుల- జనరల్,నీలహళ్లి -జనరల్ ,ఉప్పేరు- బీసీ ,అల్వలపాడు- ఎస్సీ ,ధరూరు -1- జనరల్(మహిళ) ,మన్నాపురం- బీసీ,మార్లబీడు -ఎస్సీ(మహిళ),గుడ్డెందొడ్డి -బీసీ(మహిళ),గార్లపాడు- బీసీ(మహిళ)

మల్దకల్ మండలం ఎంపీటీసీల రిజర్వేషన్లు



అమరవాయి-ఎస్సీ, బిజ్వారం- బీసీ, తాటికుంట- జనరల్, ఎల్కూర్-1- ఎస్సీ, ఎల్కూర్-2- బీసీ, కుర్తిరావల్‌చెర్వు -ఎస్సీ(మహిళ), ఉలిగేపల్లి- జనరల్(మహిళ), నాగర్‌దొడ్డి- బీసీ(మహిళ), మల్దకల్-1- జనరల్, మల్దకల్-2 - బీసీ, మద్దెలబండ- జనరల్(మహిళ), విఠలాపురం- బీసీ(మహిళ), మేకలసోంపల్లి- జనరల్, మల్లెందొడ్డి- జనరల్(మహిళ), పాల్వాయి- బీసీ.

మల్దకల్ సర్పంచ్ వివరాలు..

అమరవాయి- జనరల్, సద్దలోనిపల్లి- జనరల్(మహిళ), బిజ్వారం- బీసీ(మహిళ), అడవిరావల్‌చెర్వు- ఎస్సీ, తాటికుంట- బీసీ(మహిళ), నేతువానిపల్లి- బీసీ, మద్దెలబండ- ఎస్సీ, శేషంపల్లి- బీసీ(మహిళ), ఉలిగేపల్లి- జనరల్(మహిళ), మేకలసోంపల్లి- బీసీ, చర్లగార్లపాడు- బీసీ, దాసర్‌పల్లి- బీసీ(మహిళ), మంగంపేట- జనరల్, నీలిపల్లి- జనరల్(మహిళ), పాల్వాయి- ఎస్సీ(మహిళ), పెద్దపల్లి- జనరల్(మహిళ), పావనంపల్లి- బీసీ, పెద్దొడ్డి- జనరల్(మహిళ), మద్దలబండపెద్దతండా- ఎస్టీ, ఎల్కూరు- ఎస్సీ, విఠలాపురం- ఎస్సీ(మహిళ), కుర్తిరావల్‌చెర్వు- జనరల్, మల్లెందొడ్డి- బీసీ(మహిళ), మల్దకల్- బీసీ, నాగర్‌దొడ్డి - జనరల్.

గద్వాల మండలం... సర్పంచ్ రిజర్వేషన్లు

అనంతపురం-ఎస్సీ, గుర్రంగడ్డ-ఎస్సీ (మహిళ), కాకులారం-ఎస్సీ, పూడూరు-ఎస్సీ, రేకులపల్లి-ఎస్సీ(మహిళ), శెట్టిఆత్మకూరు-బీసీ, బసల్‌చెరువు-బీసీ(మహిళ), బీరెల్లి-బీసీ(మహిళ), ఎర్రవల్లి-బీసీ(మహిళ), జిల్లెడబండ-బీసీ, కొత్తపల్లి-బీసీ(మహిళ), లత్తిపురం-బీసీ, మేలచెర్వు-బీసీ, ముల్కలపల్లి-బీసీ, పుటాన్‌పల్లి-బీసీ(మహిళ), రేపల్లి-బీసీ, సంగాల-బీసీ(మహిళ), బస్వాపురం- జనరల్, చెనుగోనిపల్లి-జనరల్(మహిళ), ఈడిగోనిపల్లి-జనరల్(మహిళ), గోనుపాడు- జనరల్(మహిళ), గుంటిపల్లి-జనరల్, కొండపల్లి-జనరల్, మదనపల్లి- జనరల్, కుర్వపల్లి- జనరల్(మహిళ), పరమాల-జనరల్(మహిళ), తెలుగోనిపల్లి-జనరల్, వీరాపురం- జనరల్.

ఎంపీటీసీ స్థానాలు..

శెట్టిఆత్మకూరు-ఎస్సీ(మహిళ), అనంతపురం-ఎస్సీ, కాకులారం-బీసీ, గోనుపాడు-బీసీ(మహిళ), బీరెల్లి-బీసీ, కొత్తపల్లి-బీసీ(మహిళ), పూడూరు-బీసీ(మహిళ), పరమాల-బీసీ, చెనుగోనిపల్లి-జనరల్, మేలచెర్వు-జనరల్(మహిళ), కొండపల్లి- జనరల్, వీరాపురం-జనరల్, ముల్కపల్లి-జనరల్(మహిళ).

అయిజ మండల సర్పంచ్ రిజర్వేషన్లు

కేశవరం-ఎస్సీ(మహిళ), కొత్తపల్లి-ఎస్సీ, మేడికొండ-ఎస్సీ(మహిళ),

పులికల్-ఎస్సీ(మహిళ), ఉప్పల-ఎస్సీ, ఉత్తనూరు - ఎస్సీ, భూంపురం-బీసీ (మహిళ), బింగుదొడ్డి-బీసీ, సీటీపాడు-బీసీ(మహిళ), ఎక్లాస్‌పురం-బీసీ, గుడుదొడ్డి-బీసీ(మహిళ), కుటుకనూరు-బీసీ(మహిళ), మూగోనిపల్లి-బీసీ(మహిళ), నౌరోజ్ క్యాంప్-బీసీ, సింధనూరు-బీసీ, టీటీదొడ్డి-బీసీ, తూంకుంట-బీసీ, వేణిసోంపురం-బీసీ(మహిళ), బైనిపల్లి-జనరల్, ఈడుగోనిపల్లి-జనరల్, జడదొడ్డి - జనరల్, కిష్టాపురం-జనరల్, కుర్వపల్లి- జనరల్, రాజాపూర్-జనరల్, సంకాపురం-జనరల్, ఉప్పలక్యాంపు-జనరల్, వెంకటాపురం-జనరల్, యాపదిన్నె- జనరల్.

అయిజ మండలం ఎంపీటీసీల రిజర్వేషన్

సింధనూరు- ఎస్సీ(మహిళ), పులికల్-1- ఎస్సీ(మహిళ)పులికల్-2- జనరల్(మహిళ), ఉప్పల-1- ఎస్సీ(మహిళ)ఉప్పల- 2- బీసీ, తూంకుంట- బీసీ,

ఎక్లాస్‌పురం- బీసీ, కేశవరం- బీసీ, ఉత్తరూరు- బీసీ, మేడికొండ-1- జనరల్, మేడికొండ- 2- జనరల్(మహిళ), తొత్తినోనిదొడ్డి- జనరల్, బింగుదొడ్డి-జనరల్(మహిళ), చిన్నతాండ్రపాడు- బీసీ(మహిళ)వెకంటాపురం-బీసీ(మహిళ), యాపదిన్నె- ఎస్సీ

కేటీదొడ్డి మండలంలో.. ఎంపీటీసీ రిజర్వేషన్లు

కొండాపురం- జనరల్, పాతపాలెం- జనరల్, నందిన్నె- బీసీ, కుచినెర్ల- బీసీ, వెంకటాపురం- ఎస్సీ, చింతలకుంట-ఎస్సీ, మల్లాపురం-ఎస్టీ, కేటీదొడ్డి-బీసీ, ఉమిత్యాల-బీసీ, ఇర్కిచేడు-జనరల్, గువ్వలదిన్నె-ఎస్సీ.

సర్పంచు రిజర్వేషన్లు ఇలా

పూజారితాండ -ఎస్టీ, తూర్పుతండా- ఎస్టీ(మహిళ), మల్లాపురంతండా-ఎస్టీ, ఎర్సన్‌దొడ్డి-ఎస్సీ(మహిళ), ఇర్కిచేడు-ఎస్సీ, పాగుంట-ఎస్సీ, చింతలకుంట- బీసీ, ఈర్లబండ- బీసీ, గంగన్‌పల్లి- బీసీ, గువ్వలదిన్నె-బీసీ, కేటీదొడ్డి- బీసీ(మహిళ), కుచినెర్ల- బీసీ, నందిన్నె- బీసీ(మహిళ), పాతపాలెం-బీసీ(మహిళ), సోంపురం- బీసీ(మహిళ), కొండాపురం- జనరల్(మహిళ), మైలగడ్డ -జనరల్(మహిళ), మల్లాపురం-జనరల్, రంగాపురం- జనరల్, సుల్తాన్‌పురం-జనరల్(మహిళ), ఉమిత్యాల- జనరల్, ఉమిత్యాల తాండ-జనరల్(మహిళ), వెంకటాపురం-జనరల్(మహిళ).

వడ్డేపల్లి మండలం ఎంపీటీసీ రిజర్వేషన్లు

తనగల- బీసీ(మహిళ), బుడమర్సు- ఎస్సీ, జూలెకల్- బీసీ, రామపురం-1- బీసీ, రామాపురం-2- జనరల్, కొంకల జనరల్(మహిళ)

వడ్డేపల్లి సర్పంచ్ వివరాలు..

జూలెకల్- ఎస్సీ, రామాపురం- ఎస్సీ(మహిళ), కోయిల్‌దిన్నె- బీసీ, కొంకల- బీసీ(మహిళ), తనగల- బీసీ, వెంకట్రామనగర్- బీసీ(మహిళ), బుడమర్సు- జనరల్(మహిళ), జక్కిరెడ్డిపల్లి - జనరల్, జిల్లెడుదిన్నె- జనరల్(మహిళ), తిమ్మాజిపల్లి - జనరల్.

మానవపాడు మండలం ఎంపీటీసీ రిజర్వేషన్లు

ఏ. బూడిదపాడు- ఎస్సీ(మహిళ), మానవపాడు-2- ఎస్సీ, చెన్నిపాడు- బీసీ(మహిళ), పల్లెపాడు- బీసీ, కొర్విపాడు- బీసీ, మానవపాడు-1- బీసీ(మహిళ), పెద్దపోతులపాడు- బీసీ, బోరవెల్లి- జనరల్, మద్దూరు- జనరల్(మహిళ), అమరవాయి- జనరల్, జల్లాపూర్- జనరల్(మహిళ)

సర్పంచ్‌ల రిజర్వేషన్లు..

ఏ. బూడిదపాడు- ఎస్సీ(మహిళ), జల్లాపురం- ఎస్సీ(మహిళ), మానవపాడు- ఎస్సీ, పల్లెపాడు- ఎస్సీ, చండూరు- బీసీ, చెన్నిపాడు- బీసీ, చిన్నపోతులపాడు- బీసీ, కలుకుంట్ల- బీసీ(మహిళ), మద్దూరు- బీసీ(మహిళ), నారాయణపురం- బీసీ(మహిళ), పెద్దపోతులపాడు- బీసీ, అమరవాయి- జనరల్, బోరవెల్లి- జనరల్(మహిళ), చంద్రశేఖర్‌నగర్- జనరల్, గోకులపాడు- జనరల్, కొర్విపాడు- జనరల్(మహిళ), పెద్దపోతులపాడు- జనరల్(మహిళ)

అలంపూర్ మండలం సర్పంచ్ రిజర్వేషన్లు

భైరన్‌పల్లి- జనరల్(మహిళ), భీమవరం - జనరల్, బుక్కాపురం- బీసీ(మహిళ), గుందిమల్ల- బీసీ, జిల్లెలపాడు- బీసీ(మహిళ), కాశీపురం- ఎస్సీ, కోనేరు- జనరల్(మహిళ), క్యాతూర్- ఎస్సీ, లింగనవాయి- ఎస్సీ(మహిళ), ర్యాలంపాడు- బీసీ, సింగవరం- జనరల్, సింగవరం-2- జనరల్, సుల్తానాపురం- బీసీ, ఉట్కూరు- బీసీ(మహిళ).

అలంపూర్ ఎంపీటీసీ స్థానాలు...

లింగనవాయి- ఎస్సీ, క్యాతూర్- బీసీ(మహిళ), బుక్కాపురం- బీసీ, కాశీపురం- జనరల్, సుల్తానాపురం- జనరల్(మహిళ), భీమవరం- బీసీ(మహిళ)..

ఉండవెల్లి మండలం సర్పంచ్ రిజర్వేషన్లు

ఉండవెల్లి- ఎస్సీ, కంచుపాడు-ఎస్సీ(మహిళ), కలుగోట్ల-ఎస్సీ, పుల్లూరు-ఎస్సీ(మహిళ), బొంకూరు-బీసీ, మారమునగాల-2-బీసీ, మెన్నిపాడు-బీసీ(మహిళ), ప్రాగటూరు-బీసీ(మహిళ), శేరుపల్లే-బీసీ(మహిళ), తక్కశీల-బీసీ,

బస్వాపురం-జనరల్. బైరాపురం-జనరల్, చిన్నఆముదాలపాడు-జనరల్(మహిళ), ఇటిక్యాలపాడు-జనరల్, మారమునగాల-1- జనరల్ .

ఎంపీపీ స్థానాలు..

ఉండవెల్లి-1, బీసీ(మహిళ), ఉండవెల్లి- 2 బీసీ(మహిళ), తక్కశీల-బీసీ, ప్రాగటూరు- బీసీ, బైరాపురం-జనరల్, కంచుపాడు- జనరల్, బొంకూరు-ఎస్సీ, పుల్లూరు-ఎస్సీ, మారమునగాల-జనరల్.

రాజోళి మండలం ఎంపీటీసీ రిజర్వేషన్లు

ముండ్లదిన్నె- ఎస్సీ (మహిళ), పచ్చర్ల- ఎస్సీ (జనరల్), తుమ్మిళ్ల- ఎస్సీ(జనరల్), మాన్‌దొడ్డి- బీసీ(మహిళ), నసనూరు- బీసీ(జనరల్), పెద్దతాండ్రపాడు- బీసీ (జనరల్), పెద్దధన్వాడ- బీసీ(మహిళ), రాజోళి- బీసీ(జనరల్), చిన్నధన్వాడ- జనరల్, తూర్పుగార్లపాడు- జనరల్, పడమటిగార్లపాడు- జనరల్(మహిళ).

ఎర్రవల్లి మండలం సర్పంచ్ రిజర్వేషన్లు

వల్లూరు-ఎస్సీ(మహిళ), సాసనూలు- ఎస్సీ, బట్లదిన్నే-ఎస్సీ, బి.వీరాపురం- బీసీ(మహిళ), గార్లపాడు- బీసీ(మహిళ), ధర్మవరం- బీసీ(మహిళ), కోదండాపురం - బీసీ, జింకలపల్లి- బీసీ, తిమ్మాపురం - బీసీ, షేక్‌పల్లి- జనరల్(మహిళ), పూటాన్‌దొడ్డి- జనరల్(మహిళ), ఎర్రవల్లి- జనరల్(మహిళ), కొండేరు- జనరల్, వేముల - జనరల్, బీచుపల్లి - జనరల్.

ఎంపీటీసీ స్థానాలు..

వల్లూరు- ఎస్సీ(మహిళ), వేముల -ఎస్సీ, ధర్మవరం - బీసీ, (మహిళ), బీచుపల్లి- బీసీ, పూటాన్‌దొడ్డి- బీసీ జనరల్, కొండేరు - జనరల్(మహిళ), సాసనూల్- జనరల్, ఎర్రవల్లి- జనరల్.

ఇటిక్యాల మండలం సర్పంచ్ రిజర్వేషన్లు

సాతర్ల- ఎస్సీ(మహిళ), చాగాపురం- ఎస్సీ, షాబాద్- ఎస్సీ, వావిలాల- బీసీ(మహిళ), పెద్దిన్నే- బీసీ(మహిళ), గోపల్‌దిన్నే- బీసీ(మహిళ), మునుగాల- బీసీ, శనగనల్లి- బీసీ, శివనంపల్లి- బీసీ, బుడ్డారెడ్డిపల్లి- జనరల్(మహిళ), ఎంఆర్ చెరువు- జనరల్(మహిళ), ఉదండాపురం- జనరల్, నక్కలపల్లి- జనరల్, ఇటిక్యాల- జనరల్.

ఎంపీటీసీ స్థానాలు..

ఇటిక్యాల- ఎస్సీ, పెద్దదిన్నే- ఎస్సీ(మహిళ), షాబాద్- బీసీ(మహిళ), సాతర్ల- బీసీ(మహిళ), మునగాల- బీసీ(మహిళ), ఉదండాపురం- జనరల్(మహిళ), చాగాపురం- జనరల్

యువత రాజకీయాల్లోకి రావాలి



అమరచింత: భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత రాజకీయాల్లోకి రావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అన్నారు. భగత్‌సింగ్ 118వ జయంతిని పురస్కరించుకొని శనివారం జీఎస్ భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కులమత ప్రాంత రాజకీయాలు పెరిగిపోయాయన్నారు. స్వచ్ఛమైన రాజకీయాల కోసం యువత కదలిరావాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చందు, రామ్‌సాగర్, అజయ్, రసూల్, ఖాజా, ఆకాష్, భాను, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతికి జీవం బతుకమ్మ



బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తున్న మహిళా సిబ్బంది, చిత్రంలో ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం: ప్రకృతి ఒడిలో పూసిన పూలతో మహిళలు జరుపుకొనే బతుకమ్మ పండుగ ప్రత్యేకమని ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు మొగిలయ్య, నరేందర్‌రావు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ మహిళా సిబ్బంది, పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలతో కలిసి కాసేపు బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు. మహిళలు బతుకమ్మను ఎత్తుకుని ఆలరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ, ఆట, పాటలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆడపడుచులంతా సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

గద్వాలన్యూటౌన్: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ మహిళా ఉద్యోగులు సంయుక్తంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రకరకాల పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్‌సాగర్, మేనేజర్ రాజేష్, మెప్మా ఏడీఎంసీ వెంకటేశ్వర్లు, టీఎంసీ శ్రీకర్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న ఆర్‌పీలు, మహిళా ఉద్యోగులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



శాంతినగర్‌లో కొండాలక్ష్మణ్‌కి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి శనివారం ఘనంగా నివాళులర్పించారు. 110వ జయంతి సందర్భంగా చేనేత కార్మికులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గట్టులో ఆప్కో మాజీ డైరెక్టర్, దోమవీరన్న, మాజీ వార్డు సభ్యుడు రమేష్ నివాళి అర్పించారు. కార్యక్రమంలో చేనేత సంఘం మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ కార్యదర్శి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ సీహెచ్ సైదులు, మున్సిపల్ కమిషనర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



అలంపూర్: కర్నూలులోని క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీని ఎమ్మెల్యే విజయుడు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. వడ్డేపల్లి మండలం కొంకలకు చెందిన వడ్డే వీరన్న వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షల ఎల్‌ఓసీ మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజావేదిక వాయిదా

ధరూరు: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపై శనివారం నిర్వించాల్సిన ప్రజావేదిక కార్యక్రమం వాయిదా పడినట్లు ఉపాధి ఏపీఓ శరత్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

భగత్‌సింగ్ జయంతి వేడుకలు




కేటీదొడ్డి: మండల పరిధిలోని సుల్తాన్‌పురంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వీరేష్, నర్సింహులు, గురుస్వామి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మార్కెట్ సమాచారం

గద్వాల వ్యవసాయం: స్థానిక మార్కెట్ యార్డుకు శనివారం 17 క్వింటాళ్ల వేరుశనగ రాగా.. గరిష్ఠం రూ.3839, కనిష్ఠం రూ.3129, సరాసరి రూ. 3329 ధర లభించింది. 34 క్వింటాళ్ల ఆముదాలు రాగా.. గరిష్ఠం రూ.5839, కనిష్ఠం రూ.5729, సరాసరి రూ.5832 ధరలు పలికాయి.



అయిజలో అన్నపూర్ణాదేవిగా అమ్మవారు



అయిజలో ఊరేగుతున్న వేంకటేశ్వరస్వామి




షాబాద్‌లో లలిత త్రిపురసుందరీదేవిగా..

వైభవంగా నవరాత్రి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం వైభవంగా సాగాయి. అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరించి కుంకుమార్చన, కలశ పూజ, గణపతి పూజ వంటి క్రతువులు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల వద్ద అన్నదాన వితరణ గావించారు. ఉత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో కల్యాణోత్సవాలు జరిపించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.



ఏ. బుద్ధిపాడులో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



ఉండవెల్లిలో..



మల్దకల్ మహాచండిగా..



ధరూరులో..